# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ గురువారం, 06 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 181 పేజీలు 06 వెల : 6/-




## వారి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు

### తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ, కులగణన అంశాలు హాట్ టాపిక్‌గా మారాయి. నిన్న (మంగళవారం) ప్రత్యేకంగా శాసనసభ, మండలి సమావేశాలు నిర్వహించి మరీ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ వాటిని ఆమోదించింది. అయితే బీసీ కులగణనపై ప్రతిపక్ష, స్వపక్ష నేతల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. బీసీ జనాభా తగ్గించి చూపే ప్రయత్నం చేశారంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కులగణన మొత్తం తప్పులతడకగా ఉందని, దాదాపు 40 లక్షల బీసీ జనాభా తగ్గించి లెక్కలు చూపారంటూ మండిపడుతున్నారు. అయితే అన్ని అంశాలూ పరిగణనలోకి తీసుకునే పక్కాగా సర్వే చేసినట్లు మంత్రులు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎక్కడా వారిని తగ్గించి చూపలేదని, సర్వే పక్కాగా జరిగిందని అంటున్నారు. ఈ మేరకు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నేతలకు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ వద్ద పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ..

మిగతా 5లో..

## రైతుకు 'భరోసా' ఏది..?



5లో..

## క్రికెటర్ గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా

### అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



అండర్-19 మహిళా టీ20 క్రికెట్ వరల్డ్ కప్‌లో రాణించిన భద్రాచలానికి చెందిన క్రికెటర్ గొంగడి త్రిషను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎంను త్రిష మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా సీఎం ఆమెన శాలువాతో సత్కరించి రూ..కోటి నజరానాను ప్రకటించారు. భవిష్యత్‌లో భారత్ తరపున మరిన్ని టోర్నీల్లో పాల్గొని ఆడాలని సీఎం ఆకాంక్షించారు. టీ20 ప్రపంచకప్ సభ్యురాలైన ధృతి కేసరితో పాటు టీమ్ హెడ్‌కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినికి రూ.10లక్షల చొప్పున నజరానాను సీఎం రేవంత్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ క్రీడా చైర్మెన్ శివ సేనారెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి షహనవాజ్ ఖాసీం, సోని బాలా దేవి తదితరులు పాల్గొన్నారు.

## చైనా, హాంకాంగ్ పార్శిళ్లకు అమెరికా బంద్



**వాషింగ్టన్ :** చైనా, అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం కొన సాగుతోంది. చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చైనా, హాంకాంగ్‌ల నుంచి వచ్చే పార్శిళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అమెరికా పోస్టల్ సర్వీస్ ప్రకటించింది. ఫిబ్రవరి 4 నుంచి ఇది అమలు లోకి వస్తుందని పేర్కొంది. ' డి మినిమిస్ కింద అమెరికాకు రవాణా అవుతున్న పార్శిళ్లలో దాదాపు సగం చైనా నుంచి వస్తున్నవేనని యూఎస్ కాంగ్రెస్ కమిటీ గతంలోనూ పేర్కొంది.


# ఢిల్లీ కింగ్ ఎవరు..?



- అసెంబ్లీ ఎన్నికల్లో 60.10 శాతం పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు
- బీజేపీకి జైకొట్టిన పలు సర్వే సంస్థలు
- 8న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు

**న్యూఢిల్లీ :** ప్రధాన పార్టీలన్నీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 60.10శాతం పోలింగ్ నమోదైనట్టు అధి కారులు వెల్లడించారు. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 63.83 శాతం పోలింగ్ జరగగా, అత్యల్పంగా సౌత్ ఈస్ట్ ఢిల్లీలో 53.77 శాతం పోలింగ్ నమోదైంది. ఈస్ట్ ఢిల్లీలో 58.98 శాతం, న్యూఢిల్లీలో 54.37 శాతం, షాదారాలో 61.35 శాతం, సౌత్ ఢిల్లీలో 55.72 శాతం, నార్త్ ఢిల్లీలో 57.24 శాతం, వెస్ట్ ఢిల్లీలో 57.42 శాతం, సెంట్రల్ ఢిల్లీలో 55.24, సౌత్ వెస్ట్ ఢిల్లీలో 58.86 శాతం, నార్త్ వెస్ట్‌లో 58.05 శాతం పోలింగ్ జరిగింది. సీలంపూర్, జాంగ్‌పుర, కస్తూర్బా నగర్‌లో నకిలీ ఓట్లు పోలవుతున్నాయంటూ ఆరోపణలు రావడంతో అధికారులు, పోలీసు యంత్రాంగం అప్రమత్త మయ్యాయి. పార్టీల ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని నిర్ధారించడం తో పరిస్థితి సద్దుమణిగింది. ఈ ఎన్నికల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, కేంద్ర మంత్రులు ఎస్.జైశంకర్, హర్దీప్ సింగ్ పురి, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాశ్ కరత్, పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక తదితారులు ఓటు వేశారు.

మిగతా 5లో..



## ఇది దైవానుగ్రహం

**మహాకుంభ్ నగర్ :** ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్ర యాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు. ప్రధాని మో డీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోడీ మంత్రోచ్చాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్థన లు చేశారు. 'ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మంది ఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమయ్యాను' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'గంగా మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ ఆశీర్వదించుగాక' అని మోడీ అన్నారు. ప్రధాని మోడీ త్రివేణి సంగమం వద్ద కు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆ యన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనా థ్ ఉన్నారు.

మిగతా 5లో..

# బిసిలకు కాంగ్రెస్ వెన్నుపోటు

- కులగణనలో బిసి జనాభా తగ్గించి చూపారు
- బిఆర్ఎస్ సర్వేలో1.85కోట్ల మంది బిసిలు ఉంటే.. ఈ సర్వేలో 1.64లక్షలకు తగ్గించారు
- లక్షలాది మంది వివరాలు సేకరించకుండానే కులగణన సక్సెస్ అని అబద్ధం చెబుతారా?
- ఇక ఏ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్
- రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ..



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో కులగణన సర్వేను కాంగ్రెస్ సర్కారు విజయవంతంగా పూర్తి చేసిందని రాహుల్ గాంధీ లోక్‌సభలో పేర్కొనడం పార్లమెంటును తప్పుదోవ పట్టించడమేనని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. పదేళ్ల క్రితం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బిసిల సంఖ్య 1 కోటి 85 లక్షలుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా వచ్చిందని గుర్తుచేశారు. ఇక మైనారిటీల్లో ఉన్న బిసిలను కూడా కలిపితే బిసిల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తరువాత కాం గ్రెస్ సర్కారు కులగణన సర్వేలో బిసిల జనాభా 1 కోటి 64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని కెటిఆర్ సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బుధవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లేఖ రాశారు. గత దశాబ్దకాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయి పోయినట్టు సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో రాహుల్ పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని కెటిఆర్ లేఖలో పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేనే లేదని తేలిపోయిందని ఆరోపించారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో

మిగతా 6లో..




## టెట్ ఫలితాలు విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టిజి టెట్ 2024) ఫలితాలు విడుదలయ్యాయి. టెట్ పరీక్షలో 31.21 శాతం ఉత్తీర్ణత నమోదైంది.ఈ మేరకు బుధవారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సచివాలయంలో టెట్ ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇ.వి.నరసింహారెడ్డి, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ రమేష్, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో గత నెల 2 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించారు. టెట్‌కు మొత్తం 1,35,802 మంది అభ్యర్థులు హాజరు కాగా, 42,384 మంది(31.21 శాతం) ఉత్తీర్ణత సాధించారు. పేపర్ -1 పరీక్షకు 69,476 మంది హాజరుకాగా, 41,327 మంది(59.48 శాతం) ఉత్తీర్ణులయ్యారు. పేపర్ 2కు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులకు 69,390 మంది హాజరుకాగా, 23,755 మంది(34.24 శాతం) ఉత్తీర్ణత సాధించగా, సోషల్ స్టడీస్ సబ్జెక్టులో 66,412 హాజరుకాగా, 18,629 మంది(28.05 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

మిగతా 5లో..

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

గురువారం,
06-02-2025



## తప్పుల తడకగా కాంగ్రెస్ ఆర్థిక, రాజకీయ కుటుంబ సర్వే..

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



ప్రభుత్వ ప్రకటించిన కులగనల రిపోర్టును పూర్తిగా తప్పుల తడక.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో ప్రకటించిన హామీలను నమ్మి రాష్ట్రంలోని అధిక జనాభా గల బీసీ లు ఓట్లేశారు. వారిని నమ్మించి నట్టేట ముంచింది కాంగ్రెస్ పార్టీ.బీసీ కులాల లెక్కలను తగ్గించి అవమనిస్తున్నది.2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉ ఒడగా, 2014 లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సకలజనుల సర్వే పేరుతో నిర్వహించిన సర్వేలో 3.63 కోట్లుగా ఉన్నది. ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 70 పైగా అంశాలతో కుటుంబ ఆర్థిక రాజకీయ సర్వేను 96.6 శాతం నిర్వహించాము అని చెపుతున్నది. 1.12 కుటుంబాలను సర్వే చేసి 3.56 కోట్లుగా రాష్ట్ర జనాభాను ప్రకటించారు ప్రకటించారు. అందులో బీసీల జనాభా 46.25 శాతంగా,ఎస్సి జనాభా 17.43 శాతం, ఓసి జనాభా 15.79 శాతంగా, ముస్లిం జనాభా 12.56 శాతం, ఎస్టీ జనాభా 10.45 శాతంగా ప్రకటించింది. అందులో క్రిస్టియన్ జనాభా లేదు.హిందూ బీసీ ముస్లిం బీసీ వంటి పదాలతో లెక్కించారు. బీసీ ల జనాభా గత జనాభా తో పోలిస్తే సగటున పెరగాలి కానీ తంగించి చూపారు. ఓసి జనాభా సగటు కంటే అధికంగా పెంచి చూపించారు . ఏ కులం లో ఎంత జనాభా ఉన్నది స్పష్టం చేయలేదు. కాబట్టిరాజకీయంగా కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.ఒక్క రాష్ట్రంలో కుడా సరిగ్గా కులగనగన నిర్వహించలేని కాంగ్రెస్ దేశమంతా ఎలా నిర్వహిస్తుందో రాహుల్ గాంధీ చెప్పాలి.బీసీ లను మభ్యపెట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలనే కాంగ్రెస్ పార్టీ చూస్తున్నది.

# రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

### కాసీపేట 1 గని మేనేజర్ భూశంకరయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి కార్మికులు ప్రతినెల 22 మాస్టర్లు పూర్తి చేసి, బొగ్గు రవాణాలో లక్ష్యానికి చేరుకున్నట్లయితే వారికి ప్రోత్సాహక బహుమతులు సింగరేణి యాజమాన్యం అందజేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఏరియాలోని కాసీపేట1 గని మేనేజర్ భూశంకరయ్య తెలిపారు. బుధవారం గని ఆవరణంలో గని ఉత్పత్తిని, ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి, ఫిల్లింగ్, రవాణాలో గని సి రిలే ప్రథమ స్థానంలో ఉండగా, ఏ రిలే ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. యాజమాన్యం అందించే గుర్తింపు, ప్రోత్సాహంతో ఉద్యోగులు మరింత కృషి చేయడానికి ప్రేరేపిస్తూ, ఉత్పత్తి పెరుగుదలకు దోహదపడతాయన్నారు. అనంతరం గనిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు 60 మంది గుర్తించి, వారికి ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, గని పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, గని అధికారులు, యూనియన్ నాయకులు, గని ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఎస్సి వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి

### ఎస్సి వర్గీకరణకు మద్దతుగా డప్పు కొట్టిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఎస్సి వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు .. కూకట్పల్లి వై జంక్షన్ వద్ద డప్పు కొడుతూ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో పాటు కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంఘీభావం తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఎస్సి వర్గీకరణ చేయాలని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు అని గుర్తు చేశారు. ఎస్సి వర్గీకరణ ఆమోదించాలని కేసీఆర్ కేంద్ర ప్రభుత్వానికి కూడా వినతి పత్రాన్ని అందజేశారు అని కేంద్ర ప్రభుత్వం ఆమోదించి సంవత్సర కాలం అయినా రేవంత్ సర్కార్ అమలు చేయలేదన్నారు. ఎప్పుడూ వర్గీకరణ బిల్లు అమలు చేస్తారో స్పష్టత ఇవ్వాలి ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలి..

### లొంగిపోతే ప్రభుత్వం నుండి ప్రయోజనాలు అందేలా చూస్తాం

### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మావోయిస్టులు అజ్ఞాతం వీడి, జనజీవన స్రవంతిలో కలిసి, ప్రశాంతమైన జీవితం గడపాలని మావోయిస్టులకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి సూచించారు. బుధవారం ఆయన మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపిఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ లతో కలిసి జిల్లాలోని బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో జాడి భాగ్య అలియాస్ పుష్ప, జాడి వెంకటి మావోయిస్టు దంపతుల తల్లి, మల్లమ్మ ను, కుటుంబ సభ్యులను పరామర్శించి, పుష్ప తల్లి మల్లమ్మ తోపాటు కుటుంబ సభ్యుల ప్రస్తుత స్థితిగతులను, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి దుప్పట్లు నిత్యవసరుకులను అందజేసి, ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అనంతరం సిపి ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి మాట్లాడుతూ, మావోయిస్టు పార్టీ సభ్యులైన జాడి పుష్ప, జాడి వెంకటి లు 1999లో అజ్ఞాతంలోకి వెళ్లడం జరిగిందని తెలిపారు. మావోయిస్టులు వనం వీడి, జనంలోకి వచ్చేలా చూడాలని, లొంగిపోతే ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లు చేస్తామని మావోయిస్టు పుష్ప తల్లి మల్లమ్మ, అన్న ఆవుల గంగారాం లను కోరారు. ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో ఉండి, మావోయిస్టు పార్టీలో పనిచేసి వారు సాధించింది శూన్యమని, ఇకనైనా అజ్ఞాతం వీడి జనంలోకి రావాలన్నారు. ప్రస్తుత రోజుల్లో మావోయిస్టులకు ప్రజాదరణ తగ్గిందని, అదేవిధంగా అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటీవల కాలంలో అనేకమంది మావోయిస్టులు పోలీసుల ఎదురు కాల్పుల్లో హతమయ్యారని తెలిపారు. మావోయిస్టులు ఆయుధాలు వీడి, జనజీవన స్రవంతిలో కలిస్తే, వారిపై ఉన్న రివార్డుతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్, తాళ్ళగురిజాల ఎస్ఐ రమేష్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దిగ్విజయంగా జరిగిన ఫిజియోథెరపీ వైద్య శిబిరం..



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల వివిధ రకముల శారీరక వై కల్యములు, పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు లచ్చగూడెం హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న దివ్యాంగ బాల బాలికల భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. దీనికి గాను చింతకాని మండల పరిధిలోని వివిధ గ్రామముల నుండి వివిధ రకములైన శారీరక వైకల్యములు, పాక్షిక పక్షవాతం, నడవడంలోనూ నిలబడడంలోనూ, కూర్చోవడం లోను, ఇటువంటి వివిధ రకములైన సమస్యలతో బాధపడుతున్న చిన్నారులు వారి తల్లిదండ్రుల సాయంతో హాజరయ్యారు. కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ జి వసంత, భవితా కేంద్రం నిర్వాహకులు కవికొండల శ్రీనివాస కృష్ణారావు ఐఆర్పి, భూక్యాదస్లి ఐఆర్పి , భవిత కేంద్రం కేర్ గివింగ్ వాలంటీర్ లలిత కుమారి పాల్గొన్నారు.

## మహిళా కార్మికురాలికి న్యాయం

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో మహిళ కార్మికురాలు గత కొన్ని సంవత్సరాల నుండి పని చేయడం జరుగుతుంది. శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో పాత మేనేజ్ మెంట్ వెళ్లిపోవడంతో కొత్త మేనేజ్ మెంట్ రావడంతో కంపెనీలో పని చేస్తున్న మహిళా కార్మికురాలకు రావాల్సిన గత 2023, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం రావాల్సి ఉండగా ఏదో రకంగా మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ మహిళ కార్మికురాలను బయటకు పంపించేవారు.. మహిళ కార్మికరాలకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి మహిళ కార్మికురాలికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, 'శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ దగ్గరికి వెళ్లి మేనేజ్ మెంట్ తో మాట్లాడి మహిళ కార్మికురాలికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, మహిళ కార్మికురాలకి గత 2023, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం ఇప్పించడం జరిగింది... మహిళా కార్మికురాలు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కడుపు కొట్టి, కార్పొరేట్ గద్దలకు దోచిపెడుతున్న కేంద్ర బడ్జెట్..

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్పల్లి నియోజవర్గంలోని బాలానగర్ పిహెచ్సి పరిధిలో ఆశల, అంగన్వాడీ టీచర్స్‌హెల్పర్స్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ కూకట్ పల్లి లోని వై జంక్షన్ లో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ బడా కార్పొరేట్ వాళ్ళ ను కాపాడుకోవడం కోసం పెట్టిన బడ్జెట్ అని అన్నారు. బడ్జెట్ లో స్కిం వర్కర్స్ ల ప్రస్తావన లేకపోవడం బాధాకరం అని అన్నారు. కరోన మహమ్మారి సమయంలో ఆశలు వారి ప్రాణాలను ఫణంగం పెట్టి కరోన రోగులను కంటికి రెప్పలా చూసుకున్నారు. ఎంతో మంది ఆశలు దేశ వ్యాప్తంగా కరోన తో మరణించారు. అలాంటి ఆశలకు కనీస వేతనాలు అమలు చెయ్యలేక పోవడం కేంద్ర ప్రభుత్వ వక్ర బుద్ధి కనబడుతోంది అని ఆవేదన వ్యక్తంచేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యం అభివృద్ధి చెందాలి కానీ దేశంలో విద్యా, వైద్యం లు వ్యాపార సరుకులు గా ఉన్నాయి. ఇలాంటి సమయంలో బడ్జెన్ లో విద్య, వైద్యం కి బడ్జెన్ చాలా తక్కువగా కేటాయించడం అంటేనే కార్పొరేట్ విద్య, వైద్యం లను బలోపేతం చెయ్యడమే గా అని ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు దాని అనుబంధ కూటమి ప్రభుత్వ లకు ఎక్కువ బడ్జెట్ లు కేటాయించడం,ప్రతి పక్ష ప్రభుత్వ రాష్ట్ర లకు బడ్జెన్ లో మొండి చెయ్యి చూపించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. నువ్వు దేశానికి ప్రధానివా లేక బీజేపీ పాలిత రాష్ట్రాలకు ప్రధానివా అని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశలకు, అంగన్వాడీ టీచర్స్ లకు కనీస వేతనాలు అమలు అయ్యేలే బడ్జెన్ కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం. శంకర్, అనిత, సబియా, సంతోష్ భాయ్,రేణుక, భాగ్యలక్ష్మి, దీప్తి, మంజుల, కరుణ,రవళి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటీలో ఎస్సి వర్గీకరణకు సంఘీభావం

### తెలిపిన మాదిగ ఉద్యోగ, విద్యార్థులు..

### రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మాదిగ ప్రొఫెసర్లు విద్యార్థులు..


టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటీలో మాదిగ ఉద్యోగ విద్యార్థుల, తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ క్యాస్ట్ కేటగిరిలొ ఏ, బి,సిలుగా విభజించిన అసెంబ్లీలో వర్గీకరణ బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంఘీభావంగా కళాకారుల చేత సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తూ యూనివర్సిటీ ప్రధాన ద్వారం నుండి డప్పులతో కళాకారుల ఆటపాటలతో సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తూ యూనివర్సిటీలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. యూనివర్సిటీ మాదిగ ప్రొఫెసర్లు విద్యార్థులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ముప్పై సంవత్సరాల యస్సీ కులాల వర్గీకరణ ఆకాంక్షను ఉపకులాల ఆకాంక్షను నీరుగార్చకుండా పట్టువదలని విక్రమార్కుడిలా ముందుకు తీసుకు వెళ్లిన మందకృష్ణ మాదిగకు ఋణ పడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు డా. మాధవి కుమారి, డా. తారాకళ్యాణి, డా. వసుమతి, డా. రమేష్ చంద్ర, జే వెంకటేష్ డా. సైదా నాయక్ విద్యార్థి నాయకులు డా. బొట్ల బిక్షపతి, బల్గర్ సందీప్, ఆదిమల్ల పవన్ కుమార్, సన్నీ, దిలీప్, విక్రాంత్ పలువుఉమాదిగ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఈనెల 10తేదీన నిర్వహించే నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎడపల్లి ప్రాదమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శాహిస్తా ఫిర్దౌస్ కోరారు. బుదవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిద పాఠవాలల ప్రదానోపా ధ్యాయులు,గ్రామ కార్యదర్శులతో ఈ అంశంపై చర్చించారు.ఈ సందర్భంగా షాహిస్తా ఫిర్దౌస్ మాట్లాడుతూ...1నుండి 19ఏళ్లలోపు వారందరికి అల్బెండోజల్ మాత్రలు వేయాలన్నారు.వీటిని వైద్య సిబ్బంది పాఠశాలల విద్యార్ధులకు వేస్తారని చెప్పారు. వీటి విషయం విద్యార్దులకు,విద్యార్దుల తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాద్యాయులకు సూచించారు.ఈఅంశంపై అనుమానాలు వుంటే వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ శంకర్, ఎంపిఓ మన్మోహన్ శాస్త్రీ, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (06-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/6/2025 6:10 AM Page 3

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తుకు అవరోధాలు

### జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, మాదక ద్రవ్యాల ప్రభావం యువత భవిష్యత్తుకు అవరోధమని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి ఎక్సైజ్ ఎస్ఐ మనీషా రాథోడ్, నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ, బాలబాలికలు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. యువత తాము ఉన్న పరిసరాలలో ఇతరలు ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వెంటనే డ్రగ్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14446 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, అది సామాజిక బాధ్యత అన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించి, యాంటీ డ్రగ్స్ సంబంధిత వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించి, యాంటీ డ్రగ్స్ అంశంపై రూపొందించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి ఫర్జానా, జిల్లా హెడ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ సమన్వయకర్త సౌజన్య, జెండర్ స్పెషలిస్ట్ విజయ, చైల్డ్ లైన్ సమన్వయకర్త ప్రేమ్ కుమార్, సురేష్, సఖి కేంద్రం, పారామెడికల్ రమ, కళాశాల యంత్రాంగం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన మున్సిపల్ రీజినల్ డైరెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని చెతలపూర్ లో గల మున్సిపల్ డంపింగ్ యార్డ్ ను గల పురపాలక పరిపాలన శాఖ ప్రాంతీయ సంచాకులు షాహిద్ మసూద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయనతోపాటు వరంగల్ ప్రజా ఆరోగ్య శాఖ, సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆదిలాబాద్ పబ్లిక్ హెల్త్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, బయో మైనింగ్ కు సంబంధించిన ఏజెన్సీ ప్రతినిధులు డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ సైట్ ను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డంపింగ్ యార్డ్ లో ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బంగారి శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ద్యేయం..

### ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి.

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపి అభినవ అంబేద్కర్ గా పేరొందదని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అభివర్ణించారు. పత్రికా ప్రకటనలో ఆయన పేర్కొంటూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుజువు చెయ్యడం జరిగిందన్నారు. మాదిగ జాతి గత 30 సంవత్సరాలుగా కంటున్న కలలు నేడు సాకారం అయ్యిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరూ చేయని సాహసాన్ని చేసి అసెంబ్లీలో బిల్లును ప్రవేశ పెట్టడం ఆషామాషీ కాదని పేర్కొన్నారు. మాదిగ జాతి ప్రజల గుండెల్లో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవునిగా కొలుస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎంతగానో కృషి చేసిన మంద కృష్ణ మాదిగను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణతో ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మాదిగల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు.

## టిఎన్జీవో డైరీ, నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో సంఘం డైరీ నూతన సంవత్సర క్యాలెండర్ - 2025 ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి పరిపాలన అధికారి కృష్ణ హాజరై, టిఎన్జీవో నూతన డైరీ, క్యాలెండర్- 2025 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిఎన్జీవో డైరీ, క్యాలెండర్ ను మంచి విషయాలతో, ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా తయారు చేశారని కొనియాడారు. టీఎన్జీవో డైరీ ప్రతి ఉద్యోగికి విధి నిర్వహణలో ఉపయోగపడే జిఓ లు అన్ని డైరీలో పొందుపరిచారని, వివరాలు చాలా క్లుప్తంగా ఉన్నాయని, ఇది ప్రతి ఒక్క ఉద్యోగికి అవి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరిత లు పాల్గొన్నారు.

## నేషనల్ డి వార్మింగ్ డే మండల టాస్కోర్స్ మీటింగ్..



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

10న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమానికి మండల టాస్కోర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్, కూరపాటి అనంతరాజు హాజరైనారు. మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు .చింతకాని మండలంలో అర్హులైన 66 70పిల్లలు గా గుర్తించినారు. నులిపురుగుల కార్యక్రమం మండలంలో అన్ని అంగన్వాడీ, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఒకటి నుంచి 19 సంవత్సరాల నిండిన బాల బాలికల అందరికీ సంవత్సరంలో పిల్లలకు అర మాత్ర సంవత్సరం నుంచి 19 సంవత్సరంలో పిల్లలకు పూర్తి ఆల్బెండజోల్ 400ఎంజి మాత్ర వేయబడును. విజయవంతం చేయవలసిందిగా కోరనైనది. మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ , సిడిపిఓ కమల ప్రియ, అడిషనల్ సిడిపిఓ శివమ్మ, సూపర్వైజర్ పద్మావతి, విజయలక్ష్మి ,ఆఫీస్ సూపర్డెంట్ కరీముల్లా ,వైద్య ఆరోగ్య శాఖ నుండి సూపర్వైజర్లు వీరేందర్, కృష్ణారావు, ఏ నేమ్ హేమలత పాల్గొన్నారు.

## వీరభద్రంని పరామర్శించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై హాస్పటల్ లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నాగులంచ గ్రామ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రంని పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను, యోగక్షేమలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, చింతకాని మండల సిపిఐ నాయకులు నేరడ మాజీ ఉప సర్పంచ్ గోపాలరావు తదితరులు. పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మండల నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



పర్చగాని సీతయ్య - వినోద దంపతుల కుమార్తె రేణుక, ఓణీల వేడుక, కుమారుడు ఉదయ్ భాను పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, సిపిఐ నాయకులు నేరడ మాజీ సర్పంచ్ గోపాలరావు,చిన్న మండవ గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు, మండల సేవదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, నాయకులు అప్పారావు, మండేపూడి మదన్, మరీదు రామకృష్ణ, పర్చగాని తిరుపతిరావు, శ్యామకూరి రామారావు, అరికోట్ల ఏసోబు, కొమ్ము కృష్ణ, మొగిలి వెంకటేశ్వర్లు, లింగం నాగేశ్వరరావు,పర్చగాని సీతయ్య, డోకుపర్తి గోపాలరావు, పర్చగాని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనుల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తిమ్మినేనిపాలెం , చిన్న మండవ, పోలంపల్లి వరకు 9 కోట్ల రూపాయలతో చేపడుతున్న బీటి రోడ్డు పనులను చిన్న మండవ గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించి నాణ్యతను, పలు సూచనలను తెలియజేశారు. అనంతరం ఇటీవల కాలంలో మరణించిన ఆళ్ల వెంకట్రావుదశదిన కార్యక్రమంలో పాల్గొని వెంకట్రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్,బిజెపి నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు , మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, చిన్న మండవ గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు, మండల సేవదళ్ అధ్యక్షులు సతీష్, నాయకులు అప్పారావు, మండేపూడి మదన్, మరీదు రామకృష్ణ, పర్చగాని తిరుపతిరావు, శ్యామకూరి రామారావు, అరికోట్ల ఏసోబు, కొమ్ము కృష్ణ, మొగిలి వెంకటేశ్వర్లు, లింగం నాగేశ్వరరావు,పర్చగాని సీతయ్య, డోకుపర్తి గోపాలరావు, పర్చగాని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన

## ఆంగోత్ చందూలాల్‌ని సన్మానించిన మాజీ మంత్రి డిఎస్ రెడ్యా నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పిఎస్) మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆంగోత్ చందూలాల్ నీ మాజీ మంత్రి డిఎస్ రెడ్యా నాయక్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ.. గిరిజనుల హక్కుల సాధన కోసం, లంబాడి ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం ప్రజా ఉద్యమాల్లో కొనసాగాలని, హక్కుల సాధనకై నిరంతరం పోరాట రూపాన్ని ఎంచుకోవాలని, అయితేనే రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా రాణించడానికి అవకాశం ఉంటుందని ఆంగోత్ చందులాల్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి అయుబ్ పాషా, సేవాలాల్ సేన చిన్న గూడూరు మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఉద్యోగ భద్రతను వెంటనే అమలు చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో పనిచేస్తూ అనారోగ్య సమస్యలతో అండర్ గ్రౌండ్ అన్ ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్ లాంటి టెక్నీషియాలకు ఉద్యోగ భద్రత వెంటనే అమలు చేయాలని సింగరేణి మైనింగ్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడిచిన 20 ఏళ్ల నుండి అండర్ గ్రౌండ్ అన్ ఫిట్ అయిన మైనింగ్ స్టాప్, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్ లాంటి టెక్నీషియన్లకు ఉద్యోగ భద్రత లేకుండా, వారు మానసికంగా బాధపడేలా, అండర్ గ్రౌండ్ అన్ ఫిట్ అయితే సర్ఫేస్లో జనరల్ మజ్దూర్ లుగా నియమించడం జరిగిందని గుర్తు చేశారు. ఇంత దారుణమైన స్థితిని మార్చి, దిక్కు లేకుండా గత పదేళ్ల టిబిజికెఎస్ హయాంలో అడిగే దిక్కు లేక, వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఎంతమంది మైనింగ్, టెక్నీషియన్ లను జనరల్ మజ్దూర్ లుగా డీప్రమోట్ చేశారో వారందరిని బేషరతుగా వారి వారి పాత డిజిగ్నేషన్లను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి అభివృద్ధిలో భాగంగా ఇతర రంగాలైన థర్మల్, సోలార్, హైడ్రో, విండో లాంటి రంగాల్లో సింగరేణి ప్రవేశించడం శుభసూచకమని, కానీ అక్కడ ఉపాధిని ప్రైవేట్, కాంట్రాక్టు కార్మికులతో కాకుండా సింగరేణి కార్మికులతో పని చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకుడు వెల్ది సుదర్శన్, నాయకులు చొప్పరి రామస్వామి, రాయమల్లు, అశోక్ కుమార్, సంతోష్ లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
06-02-2025


# ఆర్థిక సహాయం కోసం వృద్ధ దంపతులు ఎదురుచూపులు

- ఆదుకుంటాడనుకున్న కుమారుడి మరణంతో...
- సహాయం కోసం రోదిస్తున్న దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సింగరేణి ఏరియా ఆసుపత్రి సమీపంలో దీనమైన పరిస్థితిలో నివాసం ఉంటున్న అటుకపురం రాజం, భార్య రాజేశ్వరి జీవిస్తున్నారు. కాగా అటుకాపురం రాజం కూలి పని చేసి భార్య, కొడుకు రాజశేఖర్ ను చూసుకుంటూ కాలం గడిపేవాడు. అను కోని ప్రమాదం వలన రాజం కు వైద్యులు ఒక చేయి తొలగించారు. నాటి నుండి కొడుకు రాజశేఖర్ కూలి పనికి వెళ్లి కుటుంబాన్ని పోషించే వాడు. కాలం కాటేయడంతో కొడుకు రాజశేఖర్ సైతం ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ దంపతులకు కడుపుకోతరు మిగిల్చింది. కొడుకు మరణ వార్తతో శోక సముద్రంలో మునిగిపోయినటువంటి వృద్ధ దంపతు లు ఆ బాధ నుండి కోలుకొని బ్రతుకు దెరువు నిమిత్తం రోడ్డు ప్రక్కన ఒక చిన్న కూరగాయల షాపు ఏర్పరచుకొని, వచ్చిన డబ్బులతో వికలాం గుడైన భర్తను భార్య రాజేశ్వరి పోషిస్తూ, జీవనం కొనసాగించేవారు. కష్టాల కడలిలో కొనసాగుతున్న వారి జీవితంలో ఊహించని సంఘటన చోటుచేసుకుంది. కూరగాయలు అమ్మి కుటుంబాన్ని పోషించుకుం టున్న రాజేశ్వరికి గత సంవత్సరం పక్షవాతం రావడంతో ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బం దులు పడుతూ, కనీసం ఆదుకునే నాథుడు లేక రోజుకు ఒక పూట తినే స్థితి లేక నరకయాతన అనుభవిస్తున్నారు.వాళ్ల పరిస్థితి చెప్పుకోలేని విధంగా ఎవరు లేని దిక్కుతోచని స్థితిలో ఉన్న వారి దయనీయ పరిస్థితిని పెద్ద మనస్సుతో రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు వారికి చేయూత ఇచ్చి, ఆదుకోవాలని ఆ వృద్ధ దంపతులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. వృద్ధ దంపతులకు సహాయం చేయదలచిన వారు ఫోన్ పే నెంబర్ 9393941940 సహాయం చేయాల్సిందిగా కోరారు.

# ఎడపల్లిలో ఏటీఎం చోరీకి విఫలయత్నం..










టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఏటీఎంలో చోరికి గుర్తు తెలియని దుండగులు విఫలయత్నం చేసిన ఘటన మంగళవారం రాత్రి నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కేంద్రంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఎడపల్లి మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ ఎటీఎంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు విఫలయత్నం చేశారు. దొంగలు ఏటీఎంలో దొంగతనం చేస్తుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు దీనిని గమనించి,దుండగులను వెంబడించారు.దీనిని గమనించిన దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. కెనరా బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్ బుధవారం పోలీస్ స్టేషన్లో ఈ విషయమై ఫిర్యాదు చేశారు. పెట్రోలింగ్లో ఉన్న పోలీసులు దొంగతనం చూడటంతో ఏలాంటి నష్టం జరగలేదు. దొంగతనానికి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బ్యాంక్ మేనేజర్ కోరారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఏటీఎం సెంటర్లలో సెక్యూరిటీ గార్డులను నియమించుకొని,సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పోలీసులు సూచించారు.

## ప్రారంభమైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జానకంపేట శివారులోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమ య్యాయి. భక్తుల కొంగు బంగారంగా విలాసిల్లుతున్న ఈ ఆలయంలో ఈ నెల 5 నుండి 13వ తేదీ వరకు బ్రమ్మోత్సవాలు నిర్వహించడానికి దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు.లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో బాగంగా ఈనెల 5నుండి 7వ తేదీ వరకు ద్రవిడ ప్రబంద పారాయణం,అధ్యయన ఉత్సవం, 8వ తేదీన అంకురార్పణ, పుణ్యవాచనం, మాతృక పూజ, రక్షాబంధనం కార్యక్రమం నిర్వహించనున్నారు. 9న శాల ప్రతిష్ట, వాస్తు హోమం, ద్వజారోహణం యజం,10వ తేదీన 5గంటలకు లక్ష్మి నరసింహస్వామి కల్యాణం నిర్వహిస్తారు.12న స్వామి వారి రదోత్సవం, భజన పోటీలు,13 వ తేదీన చక్రతీర్థం జాతర,కుస్తీ పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు భారీగా తరలిరానున్న నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## కేపిహెచ్‌బి కాలనీలో బింగో సర్కస్ ప్రారంభం..




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి కేపిహెచ్‌బి కాలనీ లో మెదటిసారిగా నెక్సస్ మాల్ పక్కన, మలేషియా టౌన్షిప్ దగ్గర్లో బింగో సర్కస్ ప్రారంబించామని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేపిహెచ్‌బి కాలనీలో మొదటిసారిగా నిర్వహించామని సర్కస్ కళాకారులు, కమీడీ యన్ లు, రష్యన్ మేల్, ఫీమేల్ కాళకారులు అద్భుతమైన ప్రదర్శనలు, ప్రజలకు అందుబాటులో ఉండే ధరలో టికెట్స్, ఆన్లైన్ లో బుకింగ్ అవకాశం ఉందన్నారు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సర్కస్ లో ఉత్సాహన్ని పొందాలని కోరారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి..

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





వివిధ రంగాలలో వస్తున్న నైపుణ్యాలను విద్యార్థి దశ నుంచే అంది పుచ్చుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచిం చారు. బుధవారం బోధన్ పట్టణంలోని విద్యావికాస్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల నుద్దే శించి మాట్లాడారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏక చక్ర సేవాసమితి ఆధ్వ ర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 101 అడుగుల జాతీయ పతాక ఆవిష్కరణ రోజు ఏర్పాటు చేసిన సభ వద్ద ప్రతిభ కనబ రిచిన విద్యావికాస్ కళాశాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. విద్యార్థి దశ నుంచే క్రమ శిక్షణ అలవరచు కోవలని అన్నారు. సాంకేతిక నైపుణ్యాలను మెరుగు పరుచు కోవాలన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు వినయం, విధేయత, సంస్కారం, మానవతా విలువలను కూడా నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా వికాస్ కరస్పాండెంట్ శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బెన్ అందాన్,జిల్లా గ్రంథాలయం చైర్మన్ రాజిరెడ్డి,డిసిసి డెలిగేట్ గంగా శంకర్,మండల అధ్యక్షులు నాగేశ్వరరావు,శరత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, ఏక చక్ర సేవా సమితి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## సమిష్టి కృషితో నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలి

కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఉద్యోగులందరూ సమిష్టిగా కృషిచేసి సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను ప్రతి ఒక్కరు చేరుకోవాలని సింగరేణి కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన ఏరియాలోని కేకే ఓసిపి ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ ఆయనకు మొక్కను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. అనంతరం కార్పొరేట్ సేఫ్టీ జిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, ఎవరికివారు స్వతగా రక్షణ పొందాలని సూచించారు. పని స్థలాల్లో తొందరపాటు తనంతో, చిన్న నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. పని స్థలాలు నిశితంగా పరిశీలించిన అనంతరమే విధులు నిర్వహించడం మంచిదని, సూపర్వైజర్లు ముందుగా పక్కాగా పని స్థలాలను పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సింగరేణిని తమదనే భావనతో పనిచేస్తే ప్రగతి ఫలాలు విరబూస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎం మల్లయ్య, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, కేకే ఓసిపి ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఇంజనీర్ సురేష్, ఇంచార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్, రక్షణ అధికారి కుష్వా లు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధితోనే సమాజం అభివృద్ధి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిఆర్డిఓ కిషన్
- మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డిఆర్డిఓ కిషన్ లు తెలిపారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మండల సమైక్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటైన క్యాంటీన్లో రుచికరమైన టిఫిన్, భోజనం లభిస్తుందని, జిల్లా కేంద్రంలో మొదలైన క్యాంటీన్ విజయవంతంగా నడుస్తుందని, క్యాంటీన్ నిర్వాహకులు మండల సమైఖ్య ఆద్వర్యంలో హైదరాబాద్ లో శిక్షణ తీసుకుని, ఈ క్యాంటీన్ ను ఏర్పాటు చేశారని, రుచికరమైన, శుభ్రమైన ఆహార తినుబండారులు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ సతీష్ కుమార్, మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




మండలంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పట్టణ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్ కోరారు. బుధవారం మండలంలోని ఎంపీడీవో కార్యాల యంలో ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికలు, చానల్లో రిపోర్టర్లుగా ఉండి, ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వారిలో చాలామంది ఎక్కువగా పేదలు ఉన్నారని, కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇంటిలో ఉంటూ, ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, ఇండ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చిందని గుర్తుకు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులను గుర్తించి, వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రైతుకు 'భరోసా' ఏది..?

- పెట్టుబడి సాయం కోసం రైతన్నల ఎదురుచూపులు
- రుణమాఫీ కాక.. రైతు భరోసా రాకా..
- కండ్లు కాయలు కాస్తున్న కనికరం చూపని ప్రభుత్వం
- నేటికీ అతిగతి లేని పెట్టుబడి సాయం
- అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులు
- గత కెసిఆర్ పాలనను గుర్తుతెచ్చుకుంటున్న అన్నదాతలు
- ప్రభుత్వ హామీలు నీటి మీద రాతలు.. కొతలేనా?
- పేరు మారింది కానీ రైతుల గోస మారలే
- ప్రభుత్వం నుంచి స్పష్టత కరువు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతాంగం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురుచూస్తున్న కర్షకులను కనీసం కనికరం లేకుండా నిలువున వంచించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతు భరోసా మొదలుకొని రుణమాఫీ దాకా అన్నింట్లో దగా చేసింది. నెలల రోజులు ఎదురు చూస్తున్న నిరాశే ఎదురైంది. వానాకాలం గడిచిపోయి యాసంగి ప్రారంభమై దాటిపోతున్న రైతులకు నేటి వరకు పెట్టుబడి సాయం (రైతు భరోసా) అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.15 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామని ప్రకటించింది. అలాగే రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి కొందరు రైతులకు మాత్రమే చేసి మమ అనిపించి చేతులు దులుపుకుంది. ఇటీవల ఎకరాకు సంవత్సరానికి రూ.12వేలు జనవరి 26వ తేదీ నుండి రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో డబ్బులు చమచేస్తామని ప్రకటిం చింది. పది రోజులు గడిచిన జమ కాలేదు. దీంతో రైతుల్లో నైరస్యం నెలకొంది. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ లతో గద్దినక్కిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రిక్త హస్తం చూపింది. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ రైతులకు దారుణం గా వెన్నుపోటు పొడిచింది. ఇచ్చిన హామీలు అమలు చేయక చేతులెత్తేసింది. ప్రభుత్వ మారిన పథకాల పేరు మార్చిన రైతుల తలరాత మారలేదని ప్రభు త్వంపై మండిపడుతున్నారు. ప్రభుత్వ హామీలు నీటిమీద రాతలే.. కొతలేనని రుజువైందన్నారు. బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు వడ్డీలు పెరిగిపోతు ఒడడంతో రుణాలు మాఫీ కాక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. రైతు భరోసా విషయంలో మండలంలోని పైలెట్ ప్రాజెక్టు కింద మోడల్ గ్రామంగా తీసుకొని ఒకే గ్రామాన్ని ఎంపిక చేసి రైతు భరోసా వేస్తే ఇతర గ్రామాల రైతుల పరిస్థితి ఏంటి అని మండి పడుతున్నారు. రైతు బంధు జమ చేసినట్టుగానే రైతు భరోసా నిధులు బ్యాంకుల్లో జమ చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. గత భీఆర్ఎస్ ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించి న తొలినాలలో రెండు మూడు రోజుల్లో డబ్బులు జమాయమని తర్వాత విస్తీర్ణం ఆధారంగా మూడు, నాలుగు, ఐదు పది ఎకరాల పైనున్న గ్రామంలోని రైతులకు రైతు బంధు డబ్బులు జమ చేశారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ పాలనను గుర్తు చేసుకుంటూ గత ప్రభు త్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు కష్టాలు మొదలయ్యాయి అని ప్రభుత్వం పై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టత ఇచ్చి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండి వెంటనే రైతు భరోసా, రుణమాఫీ చేయాలని రైతుల కోరుతున్నారు

## బాధిత కుటుంబానికి పరామర్శ..



- బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భరోసా

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఏఆర్పీక్యాంప్ గ్రామంలో బుధవారం బాధిత కుటుంబాన్ని ఎడపల్లి తాజా మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ పరామర్శించారు. గ్రామానికి చెందిన నీలి నరేష్, మహేందర్ అనే వ్యక్తులు బోరు బండిపై కూలీ పనుల నిమిత్తం జార్కండ్ రాష్ట్రం వెళ్లి దాదాపు నెల రోజులైనా తిరిగి రాలేదు. వీరి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇంత వరకు ఆచూకీ లభించలేదు. దీంతో మహేందర్, నరేష్ కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక వేదనలో ఉన్నారు. వీరి విషయం తెలిసి వీరి కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి శ్రీనివాస్ బుధవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి జరిగిన విషయాన్ని తెలుసుకున్నారు. ఈ విషయమై నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఫోన్ ద్వారా వివరించారు. ఇందుకు స్పందించిన కవిత ఫోన్‌లో బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జార్కండ్ ప్రభుత్వంతో మాట్లాడి నరేష్, మహేందర్ ఆచూకి కనిపెట్టడానికి శాయశక్తులా కృషి చేస్తానని కవిత బాధితులకు హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు ఆకుల శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, ఒడ్డెన్న, ప్రవీన్, తదితరులున్నారు.



## హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి గోడ ప్రతుల ఆవిష్కరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీరామ మందిరం ఆలయం ఆవరణలో బుధవారం రాత్రి హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఇందూర్ జిల్లా కన్వీనర్ పటేల్ ప్రసాద్ కరకములచే గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంభుని గుడి రక్షిద్దాం... హిందూ ఐక్యతను చాటుదాం.. అని పిలుపునిచ్చారు. శంభుని గుడి విముక్తికై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వర్ని మండల కేంద్రంలో శనివారం రాత్రి నిర్వహించే తలపెట్టిన కాగడాల ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కమలానంద భారతి స్వామీజీ, శ్రీ పిట్ల కృష్ణా మహారాజులు విచ్చేసి మార్గదర్శకం చేయనున్నారని ఆయన పేర్కొన్నారు. గుడి చుట్టూ ఉన్న అన్య మతస్తుల దుకాణాలను తొలగించాలి, దేవాలయానికి సంబంధించిన కోనేరు స్థలాన్ని విముక్తి చేయాలి, దేవాలయ భూములు, ఆస్తులను అక్రమదారుల కబంధహస్తాల నుండి వెనక్కి తీసుకోవాలి, దేవాలయంలో దేవాలయ ఆస్తులు, ఆదాయ వివరాలతో బోర్డు పెట్టాలి, రెవెన్యూ రికార్డులలో మాయమైన దేవాలయ ఆస్తులు తిరిగి దేవాలయానికి అప్పగించాలి అని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కార్యక్రమం విజయవంతం కొరకు చేపట్టవలసిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని హిందూ సంఘాల ప్రతినిధులు, అన్ని దీక్షా స్వాముల గురుస్వాములు, హిందూ బంధువులు, హిందూ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## వారి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)..

"ఏ లెక్కల ఆధారంగా కులగణన తప్పని అంటున్నారో ప్రతిపక్షాలు చెప్పాలి. మీరు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపండి. రాజకీయ నాయకుల ఉచ్చులో బీసీ సంఘాలు, బీసీ నాయకులు పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. బీసీలను అనగదొక్కిన పార్టీలు, నాయకుల మాటలు నమ్మి మోసపోకండి. బీసీ లెక్కలు తగ్గాయని మాట్లాడుతున్న వారికి ప్రామాణికం ఏంటి?. దేన్ని ఆధారం చేసుకుని వారు మాట్లాడుతున్నారు. తప్పుడు మాటలతో బీసీ ప్రజలను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి. గత పదేళ్లలో బీసీలకు ఏం న్యాయం చేశారో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలి. స్థానిక సంస్థల్లో బీసీల జనాభా తగ్గించింది బీఆర్ఎస్ కాదా?. ఎన్నో సంవత్సరాలుగా బీసీ కులగణన కోసం ఆ వర్గం నేతలు, ప్రజలు ఎదురుచూశారు. అది కాంగ్రెస్ ప్రభుత్వం నేరవేర్చింది. బీసీల ఆకాంక్ష నేరవేర్చామని ప్రతిపక్షాలకు కడుపుమంట. అడ్డగోలుగా కుటుంబంలో నలుగురికి మంత్రి పదవులు ఇచ్చే పార్టీ మాది కాదు. సమగ్ర కుటుంబ సర్వే మంచిదే అయితే దాన్ని ఎందుకు టేబుల్ చేయలేదో సమాధానం చెప్పాలి. ఇన్ని రోజులూ ఎడారిలో ఉన్నాం. బిందెడు నీళ్లు దొరికితే వాటిని కాపాడుకోవాలి. గురువారం మా కుటుంబ(కాంగ్రెస్ పార్టీ) మీటింగ్ జరుగుతుంది. కులగణనపై ఎవరికైనా అనుమానాలు ఉంటే అన్ని విషయాలూ అక్కడ మాట్లాడుకుంటాం. కాంగ్రెస్ నేతలు ఎంత చిన్నవారైనా, పెద్దవారైనా పార్టీ క్రమశిక్షణకి లోబడే ఉండాలి. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు. ఎవరైనా కులగణనకు ఇంకా వివరాలు ఇవ్వకపోతే ఇప్పటికైనా ఇవ్వండి" అని చెప్పారు.

## ఇది దైవానుగ్రహం

మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం చేతులు ఊ పుతుండగా ఆయన ప్రత్యభివాదం చేశారు. పవిత్ర స్నానం ఆచరించిన తరువాత ప్రధాని మోడీ నదిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక వేదికపైకి ఎక్కి హారతి సహా పూజాదికాలు నిర్వహించారు. ఆయన పవిత్ర నదులకు పాలు, పూలు సమర్పించారు. ఆయన త్రివేణి సంగమం వద్ద ఒక చీర కూడా సమర్పించారు. ఒక అర్చకుని మార్గదర్శకంలో ప్రధాని మోడీ ఆ ప్రక్రియలు నిర్వర్తించారు. కాగా, ప్రధా ని పర్యటన కోసం భద్రతను కట్టుదిట్టం చేశారు.

## మోస్రా మండల కేంద్రంలో ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం మోస్రా మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు యల మంచిలి శ్రీనివాస్ రావ్ మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఏనుగు రవీందర్ రెడ్డి నాయకత్వంలో అన్ని స్థానాలు గెలుచుకోవాలని అన్ని విధాలుగా కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోస్రా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఢిల్లీ కింగ్ ఎవరు..?

(మొదటి పేజీ తరువాయి)..

### బీజేపీకి జైకొట్టిన పలు సర్వే సంస్థలు

ఢిల్లీ పీఠం కమలానిదేనని ఎగ్జిట్ పోల్స్ తేల్చేశాయి. హెూరాహెూరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం విజయం సాధించబోతోందని సర్వే సంస్థలు ప్రకటించాయి. ప్రధాన సర్వే సంస్థలన్నీ బీజేపీకి జై కొట్టగా, కేకే, వీ ప్రిసైడ్ సర్వే సంస్థలు ఆప్ మరోసారి గెలుస్తుందని తేల్చాయి. కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరిచే అవకాశం కష్టమేనని తెలిపాయి. ఢిల్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ మొదటి నుంచే పటిష్ట ప్రణాళికతో ముందుకెళ్లింది. ఆర్ఎసఎస్ శ్రేణులు కూడా వార్డుల వారీగా ప్రచారం నిర్వహించాయి. ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తోపాటు ఏపీ సీఎం చంద్రబాబు తదితరులు బీజేపీ తరపున ప్రచారం చేశారు. ఫలితంగా 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలున్నాయని సర్వే సంస్థలు చెబుతున్నాయి.

## టెట్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)..

తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ,తమిళం, సంస్కృతంలో ఎనిమిది సెషన్‌లలో పేపర్ 1 పరీక్ష, 12 సెషన్లలో ఏడు భాషలలో పేపర్ 2 పరీక్ష నిర్వహించారు. ఫలితాలను %https://schooledu.telangana.gov.in% వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని అధికారులు వివరించారు.

### డిఎస్‌సికి టెట్ అర్హత తప్పనిసరి

ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టాలనుకునేవారికి టెట్ తప్పనిసరి. ఇందులో అర్హత సాధిస్తేనే ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్‌సి పరీక్ష రాయడానికి అవకాశం ఉంటుంది. టెట్ అర్హత కాలపరిమితి జీవితకాలం ఉంటుంది. పేపర్-1లో ఉత్తీర్ణులైన వారు ఒకటి నుంచి ఐదవ తరగదతి వరకు బోధించే ఎస్‌జిటి పోస్టులకు, పేపర్ -2కు అర్హత సాధించిన అభ్యర్థులు 6 నుంచి 8వ తరగతి వరకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అర్హులు. ఉపాధ్యాయు పోస్టుల నియామకాలకు నిర్వహించే డిఎస్‌సి హాజరయ్యేందుకు తప్పనిసరిగా టెట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. అలాగే ఉపాధ్యాయ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.

## వాయిదాపడ్డ లక్షల డప్పులు - వేల గొంతులు ప్రదర్శన..

### ఎంఆర్పీయస్ జిల్లా నాయకులు గరుగల్ల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హైదరాబాద్ నగరంలో ఫిబ్రవరి 7న చేపట్టాల్సిన వేల గొంతులు - లక్షల డప్పుల సాంస్కృతిక మహాప్రదర్శనను వాయిదా వేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్రకటించారని, ఈ విషయాన్ని కామారెడ్డి జిల్లాలోని ప్రతీ మాదిగ బిడ్డ తెలుసుకోవాలని ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా నాయకులు గరుగల్ల బాలరాజ్ పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంలో అయన పత్రికా ప్రకటనను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 4వ తేదీన నిండు శాసనసభ, శాసన మండలిలలో తాము ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని, ప్రకటించడం జరిగిందని, జస్టిస్ షమీర్ అక్తర్ నివేదికను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని స్వయంగా సీఎం ప్రకటించడం, దీంతో ఎస్సీలను మూడు కేటగిరిలుగా విభజించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని మాదిగ మరియు మాదిగ ఉప కులాల ప్రజలు గమనించాలని , ఎస్సీ వర్గీకరణకు శాసన సభ ఆమోదం చేసిన నేపథ్యంతో దానిలో జరిగిన లోపాలను సవరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళల్సిన అవసరం ఉన్నదనే విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఇప్పటికే వాహనాలు బుక్ చేసుకున్న మాదిగ మరియు మాదిగ ఉప కులాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. త్వరలోనే మన ఎంఆర్పీయస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ నూతన తేదీని మళ్ళీ ప్రకటించడం జరుగుతుందని, దానికి మాదిగ జాతి బిడ్డలందరూ సిద్ధంగా ఉండాలని కోరారు.

## మహా కుంభమేళలో దండి ఆశ్రమాన్ని సందర్శించిన శ్రీ బాలయోగి పిట్ల కృష్ణా మహారాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రయాగ్రాజ్ మహా కుంభమేళ సందర్భంగా అక్కడున్న దండి ఆశ్రమాన్ని సందర్శించిన మల్లారం లింగేశ్వర ఆశ్రమం పీఠాధిపతులు తపస్వి, బాలయోగి, శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్. వారికి శ్రీశ్రీశ్రీ సుదర్శన దండి కాశీ స్వామీజీ మహారాజ్ జి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆధ్యాత్మిక విషయాలు, హిందూ ధర్మ పరిరక్షణ, ఇతరత్రా అంశాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో దండి ఆశ్రమ స్వామిజీలు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (06-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/6/2025 6:10 AM Page 6



# విప్లవ సంస్కృతికోద్యమం నిర్మాణానికి పూనుకుందాం









**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా కేంద్రం లోని పాత వ్యవసాయ మార్కెట్ నుండి శంకర్ విలాస్ మీదగా కొత్త బస్ స్టాప్ నుండి భారీ ర్యాలీగా తిరుమల గ్రాండ్ వరకు చేరుకొని అరుణోదయ జండా ఆవిష్కరణ అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు పి.నాగన్న ఆవిష్కరణ చేశారు. అనంతరం విలీన సభ రాష్ట్ర అధ్యక్షులు వేణు అధ్యక్షతన జరిగింది.ప్రారంభ ఉపన్యాసంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వరరావు విప్లవ సంస్కృతి కి ఉద్యమాన్ని మరింతగా తీవ్రతరం చేయాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని ఈరోజు సూర్యాపేటలో జరిగిన రెండు అరుణోదయ సంస్థలు రానున్న కాలంలో ఈ కర్తవ్యాన్ని తమ భుజాల మీద ఎత్తుకోవాలన్నారు. కళ కళ కోసం కాదని అది ప్రజల కోసమని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అట్ల కృషి చేస్తూ తమ ప్రాణాలను అరుణోదయ కోసం అర్పించిన కానూరి వెంకటేశ్వరరావు, అరుణోదయ రామారావు, వై వెంకన్నలు చూపిన బాటలో ముందుకు కొనసాగాలని కోరారు. దేశంలో పెను ప్రమాదంగా ముందుకొస్తున్న కషాయికరణకు, కార్పొరేట్ కారణకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విలీన సభలో ముఖ్యవక్త యోచన మాట్లాడుతూ తుపాకి తూట ఎంత బలమైనదో కళాకారుడు చేతిలోని డప్పు, కకాళీ గజ్జలు అంత బలమైనవి గుర్తించాలన్నారు. ప్రజా సమస్యలను ప్రజలకు అర్థం చేయించడంలోనే గాకుండా కళల కోసం తమ ప్రాణాలను అర్పించిన వారందరి వారసత్వంలో కొనసాగుతున్న అరుణోదయ నిజమైన విప్లవ సంస్కృతిక సంస్థ అని అన్నారు. ఈ విలీన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్, ఆవునూరి మధు సూర్యాపేట జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, రాయి కృష్ణ,డాక్టర్ రంగారెడ్డి, ధర్మార్జున్ చిన్ని, భద్రయ్యలు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం, ఉదయగిరి, చిరంజీవి, కిషన్, కంచన పల్లి సైదులు, సంజీవ, బొంగరపు వెంకన్న, లక్ష్మి, జ్యోతి, రాజమల్లయ్య, ఉమేష్, నాగేష్, వెంకన్న, పవన్, ఇఫ్ట్ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శిలు పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్, ఇఫ్ట్ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, నర్సింహా రావు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కంచనపల్లి సైదులు, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు బండి రవి, ప్రవీణ్, సామా నర్సి రెడ్డి, రమేష్, ప్రవీణ్, సంజీవ్ రెడ్డి మెబెల్లి తదితరులు పాల్గొన్నారు.




# బ్రెయిన్ స్ట్రోక్ కి గురైన పంచాయతీ కార్యదర్శి





**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ఎం రాధాకృష్ణ బుధవారం బ్రెయిన్ స్ట్రోక్ తో అసాధారణ హాస్పిటల్లో అత్యవసర వైద్య చికిత్స తీసుకుంటున్నారు. రాధాకృష్ణ పరిస్థితి విషమించటంతో హైదరాబాదుకు తీసుకువెళ్లాలని వైద్యులు రిఫర్ చేయడం జరిగింది. విధి నిర్వహణలో ఎప్పుడు ఉత్సాహంగా ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న రాధాకృష్ణ ఒక్కసారిగా అనారోగ్యానికి గురి కావడంతో తోటి పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.మండల ఉన్నతాధికారులు రాధాకృష్ణ త్వరగా కోలుకొని మళ్లీ తన కుటుంబంతో సంతోషంగా ఉంటూ,యధావిధిగా తన ఉద్యోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

# కంప్యూటర్ ఆపరేటర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- ఆపరేటర్లకు 8 నెలలుగా వేతనాలు అందని వైనం
- ప్రభుత్వ పథకాలలో వారిదే కీలక పాత్ర
- అధికారులు స్పందించి వెంటనే పెండింగ్ వేతనాలు అందించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



రాష్ట్రానికి గ్రామాలు పట్టుకొమ్మల లాంటివి. కాగా గ్రామాలలో జరిగే ప్రతి కార్యకలాపాలను అంతర్జాలంలో పొందుపరిచే కంప్యూటర్ ఆపరేటర్లకు నెలసరి వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు కూరుకపోయిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. వివరాల్లోకి వెళితే ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు గత పది సంవత్సరాలుగా గ్రామస్థాయిలో అందుబాటులో ఉన్న నిధులనుండి రొటేషన్ పద్ధతిలో వేతనాలు పొందుతూ.. మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. గత సంవత్సర కాలంగా గ్రామ పంచాయితీలకు కేంద్ర, రాష్ట్ర నిధులు రాకపోవడంతో ఆపరేటర్ల వేతనాలు సమయానికి అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా జిల్లాలో పనిచేస్తున్న ఆపరేటర్ల ఒక్కరికి 6 నుండి 8 నెలలగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. తక్షణమే ఆపరేటర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఖమ్మం జిల్లా ఉప అధ్యక్షులు తిరుపతి రావు కోరడం జరిగినది

# బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



బీసీల హక్కుల సాధనలో ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్లు బలహీన వర్గాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అన్నారు. బుధవారం మహా న్యూస్ తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం దేశ బిసి కుల గణనకు మరింత బలం చేకూరుస్తుందనీ అన్నారు.షెడ్యూల్ క్యాస్ట్ కు సంబంధించి కూడా వర్గీకరణ చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం మరో చారిత్రక నిర్ణయమని తెలిపారు.అసెంబ్లీలో ప్రతిపక్షాలు పొంతన లేని మాటలు కుల గణనపై అనవసర రాద్ధాంతాలు రాష్ట్రానికి కీడు చేస్తాయి తప్ప న్యాయం చేయలేవనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనసర్వే పూర్తి పారదర్శకంగా సమయం వెచ్చించి జరిగిందనీ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాల వారు బాగుపడడం జీర్ణించుకోలేని కొన్ని ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన వర్గాల వారు మన బలహీన వర్గాలతో మన అవకాశాలకు గండి కొట్టాలని చూస్తునన్నారనీ, బీసీలందరూ ఈ విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎవరు ద్రోహులో ఆలోచించి తిప్పికొడుతూ జాగ్రత్తగా ఉండాలనీ పిలుపునిచ్చారు.రాబోయే భవిష్యత్తు బలహీన వర్గాలకు శుభ పరిణామంగా మారిపోతుందనీ దుర్గారావు ఆకాంక్షించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చారిత్రక నిర్ణయం తీసుకుని తెలంగాణ నుంచి బలహీన వర్గాలకు రిజర్వేషన్లను జనాభా ప్రతిపాదికను పెంచుటకు గొప్ప నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వానికి బలహీన వర్గాల పక్షాన మండల కాంగ్రెస్ పక్షాన ఆయన దుర్గారావు ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్‌కు సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ నీ చిన్న రాంపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఇటీవల వైస్ చైర్మన్ పదవి ముగియడంతో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని పలు కాలనీలో చేసిన సేవలను కొనియాడారు .పార్టీ బలపితం కోసం మరింత కృషి చేయాలని వారు జూబెర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న రాంపూర్ గ్రామానికి చెందిన కార్యకర్త డి. శ్రీకాంత్ , కార్యకర్తలు, అలాగే బాన్సువాడ నాయకులు మోచి గణేష్ ,యువ నాయకుడు శివ కుమార్ సూరి, బొర్లం గ్రామం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# బిసిలకు కాంగ్రెస్ వెన్నుపోటు...

(మొదటి పేజీ తరువాయి)..

ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని రాహుల్ గాంధీని కెటిఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బిసి సమాజం సిద్ధంగా లేదని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే బిసి రిజర్వేషన్లు పెంచుతామని మీరు ఇచ్చిన మాటను ఏడాది టైమ్‌లోనే మంటగలిపి బిసిల గొంతు కోశారని రాహుల్‌గాంధీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో లబ్ధి పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్ధాలు ప్రచారం చేసి డిక్లరేషన్‌లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని కెటిఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని టిటిఆర్ నిలదీశారు. ఈ కులగణన సర్వేను కూడా ఇతర రాష్ట్రాల్లో వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని మండిపడ్డారు.

### ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం


కులగణనలో దొర్లిన దారుణమైన తప్పులను సవరించాల్సిన బాధ్యతను మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదని కెటిఆర్ హెచ్చరించారు. తెలంగాణలోని బిసి సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పుల తడక అని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని స్పష్టం చేశారు.ఈ సర్వేతో బిసిలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కారు తీవ్రమైన అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి.. బిసిల జనాభా తగ్గడం.. ఎలా సాధ్యమో చెప్పగలరా అని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారుచేయడం, కాంగ్రెస్ పార్టీకి బిసిల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనలో చూపిన ఈ తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని బిసి బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. తెలంగాణలో బిసిలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని రాహుల్ కోరడం మరో విడ్డూరం అని వ్యాఖ్యానించారు.

# స్థానిక సంస్థల పోరుకు సన్నద్ధమౌతున్న యువత

- బీసీ, ఎస్సీ రిజర్వేషన్లకు అసెంబ్లీ ఆమోదం..
- కులగణన.. రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టును ఆశ్రయిస్తే బ్రేక్ పడేనా?
- అంతా టెన్షన్ టెన్షన్..?

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**





రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు అనుకున్నట్లయితే బిసి ఎస్సి రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసింది. న్యాయపరమైన అడ్డంకులు లేకపోతే ఏ క్షణానైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం. స్థానిక సంస్థల ఎన్నికలకు పచ్చ జెండా ఆస్కారం ఉంది.అంతేగాక షెడ్యూల్ ను కూడా ప్రకటించే సన్నహాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని విశ్వసించిన సమాచారం.. ఈ మేరకు జిల్లా యంత్ర ఒగం అన్ని ఏర్పాట్లను ముమ్మరంగా ఇదివరకే చేసుకుంది ఎన్నికల నిర్వహణ కసరత్తున పూర్తి చేసుకుంది. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడమే గాక స్థానిక సంస్థలు ఎన్నికలకు కావలసిన బ్యాలెట్ పేపర్ల ముద్రణ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పకడ్బందీగా పూర్తి చేసుకొన్నది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలో 3 712 వార్డులు కలిగి ఉన్నట్లు జిల్లా యంత్రాంగం ప్రకటించింది. 2011 జనాంబ లెక్కల ప్రకారం బీసీ ఎస్సీ రిజర్వేషన్లు ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోనున్నదా లేక ఇవ్వడం జరిగిన కులగణన ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేయనున్నదా వేచి చూడాల్సిందే. అంతేగాక ఇంతవరకు కొనసాగిన రిజర్వేషన్లు యధావిధిగా కొనసాగుతాయా లేక నూతన పాలసీ అనుసరించి కొత్త రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటిస్తుందా అన్న అంశంపై ప్రజలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో దిగేందుకు సన్నద్ధమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నడు లేని విధంగా యువతలో రాజకీయ అవగాహన పెరిగిపోవడంతో పోటీతత్వం కొట్టిమిట్ట ఆడుతుంది. ముఖ్యంగా మైనార్టీల యువతలో రాజకీయ చైతన్యం కొట్టుమిట్టాడుతుంది. గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో పిన్న వయస్సునుండే క్రియాశీల రాజకీయాలలో పాల్గొనకపోనప్పటికీ అగ్ర నాయకుల చెంతన ఉంటూ వారు చేపట్టే కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల చేత సామాజిక కార్యకర్తగా పేరు ప్రఖ్యాతలు పొందుతున్న యువ నాయకుడు ఇలియాస్ మహమ్మద్. అంతేగాక కుల మతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు అన్నదానాలు, గణేష్ మండపాల నిర్వహణలో పాల్గొంటూ లౌకికవాదిగా పేరు ప్రఖ్యాతులు పొందాడు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం నిర్వహించబడుతున్న సేవా కార్యక్రమాలలో ముందుండి పాల్గొంటూ పేరు ప్రఖ్యాతలు పొందాడు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో కూడా చిన్న పెద్ద తేడా లేకుండా కలిగోల్పుగా అంటూ పార్టీ కార్యక్రమాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లతో పార్టీ ప్రతిష్ట కోసం పాల్పడ్డాడు ఇలియాస్ మహమ్మద్. ఈ క్రమంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువ నాయకుడుగా బరిలో దిగాలన్న ఆలోచనతో ముందుకు కదులుతున్న యువ నాయకుడుగా ఇలియాస్ మహమ్మద్. ఇలియాస్ తో పాటుతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో కలిగి ఉన్న పలువురు యువ నాయకులు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో దిగి తమ సత్తా చాటాలని చూస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.



